కార్మిక, ప్రజా గర్జనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - విశాఖ : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 30న తలపెట్టిన కార్మిక, ప్రజా గర్జనను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జరిగిన పోస్టల్ ఆవిష్కరణలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి పడాల రమణ, బీసీహెచ్ మసెన్ విజ్ఞప్తి చేశారు. ప్రాణ త్యాగాల ద్వారా సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలకు అప్పగించాలని ప్రయత్నిస్తోందని అన్నారు. దీనికి వ్యతిరేకంగా రెండు సంవత్సరాల నుండి స్టీల్ ప్లాంట్ ఉద్యోగ, కార్మికులతో సహా రాష్ట్రంలో ఉన్న కార్మిక, ప్రజా సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు... కేంద్రం ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తున్నా, కేంద్రం పెడచెవినపెట్టి ముందుకు పోతోందని అన్నారు. ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో ఈ నెల 23, 24 తేదీల్లో ఆర్డీవో కార్యాలయాల ముందు, 25న అన్ని జిల్లాల్లో కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సిపిఐ, ఏఐటీయూసీ కార్యక్రమాన్ని రూపొందించాయని అన్నారు. ఈ నెల 30న స్టీల్ ప్లాంట్ లో లక్ష మంది ప్రజాగర్జనను జిల్లాలో ఉన్న కార్మిక వర్గం, ఇతర ప్రభుత్వ పరిశ్రమలలో పనిచేసే ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి ఎం మన్మధరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే రెహమాన్, జై రామకృష్ణ కే సత్య ఆంజనేయ, కౌన్సిల్ మెంబర్స్ సిహెచ్ కాసుబాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కీర్తిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పేలా అభివృద్ధి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖ నగరంలో అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమిట్ లు, జీ20 సదస్సు సన్నాహక సదస్సులు రానున్న రెండు నెలల వ్యవధి లో విశాఖ నగరం వేదికగా జరగనున్న నేపథ్యంలో నగర ఖ్యాతిని, సుందరీకరణ ప్రపంచ దేశాల ప్రతినిధులకు మంత్రముగ్ధుల్ని చేసేలా జీవీఎంసీ రూ.75 కోట్ల రూపాయలతో అనేక రోడ్ల నిర్మాణ పనులతో పాటు జాతీయ రహదారి విద్యుదీకరణ, సుందరీ కరణ వంటి పనులు చేపట్టినట్లు జీవీఎంసీ కమిషనర్ పి. రాజాబాబు వెల్లడించారు. శనివారం మధ్యాహ్నం ఆయన చాంబర్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ మేయర్లు జీయ్యని శ్రీధర్, కట్టమూరి సతీష్, వైసీపీ ఫ్లోర్ లీడర్ బాణాల సీనులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ విశాఖ నగరంలో జీవీఎంసీ ఆధ్వర్యంలో రూ.75 కోట్లు పనులు చేపడుతుండగా, జిల్లా అధికార యంత్రాంగం, వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో మరో రూ 75 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలియజేశారు. విశాఖ నగర కీర్తిని ప్రపంచం నలుమూలల విస్తరింపజేసేలా ఈ ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు. సమ్మేట్ల సందర్భంగా చేస్తున్న అభివృద్ధి పనులు విశాఖ నగర అభివృద్ధికి శాశ్వతంగా దోహదపడేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు. వార్డు సచివాలయ కార్యదర్శుల్లో ఓ 100 మందిని ఎంపిక ఎంపిక చేసి విదేశీ ప్రతినిధుల ఏర్పాట్లకు ఉపయోగిస్తున్నామన్నారు. సీనియర్ లైజనింగ్ ఆఫీసర్ తో ఎక్కడ లోటుపాట్లు లేకుండా ఏర్పాటు చేస్తున్నామన్నారు. జీ 20 సదస్సుకు దాదాపు 200 మంది విదేశీ ప్రతినిధులు హాజరవుతున్నారని కమిషనర్ తెలియజేశారు. బీచ్ రోడ్ లో 4 చోట్ల ప్రత్యేక ఆధునీకరణ పనులు చేపడుతున్నామన్నారు. శిల్పారామం, తొట్లకొండ, కైలాసగిరి, ఋషికొండతో పాటు మరి కొన్నిచోట్ల ప్రత్యేక ఆకర్షణ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. గ్రీన్ బెల్ట్ లో బ్యూటీ ఫికేషన్ పనులతో పాటు పెయింటింగ్స్ సుందరీకరణ పనులు చేపడుతున్నట్లు తెలియజేశారు.

కార్మిక మహాగర్జన జయప్రదం చేయండి : సీపీఐ, ఏఐటీయూసీ

విశాలాంధ్ర - చోడవరం : ఈ నెల 27న విశాఖలో జరిగే కార్మిక మహా గర్జన జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన. లక్ష్మణ, సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిపల్లి. అప్పలరాజు పిలుపునిచ్చారు. కార్మిక గర్జనకు సంబంధించిన వాల్ పోస్టర్లను చోడవరంలోని ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద అనుబంధ ప్రజాసంఘాల నేతలతో కలసి శనివారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 32 మంది ప్రజల బలిదానాలతో, 26 వేల మంది రైతుల త్యాగాలతో, 67 మంది శాసన సభ్యులు, 7 గురు పార్లమెంట్ సభ్యుల రాజీనామాలతో "విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు" అని నినదిస్తూ నాడు సాధించిన విశాఖ ఉక్కును కేంద్ర ప్రభుత్వం అప్పనంగా ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలియజేశారు. సిపిఐ-ఏఐటీయూసీ రాష్ట్ర సమితిల పిలుపులో భాగంగా విశాఖ ఉక్కు పరిరక్షణకై ఈ నెల 27వ తేదీన విశాఖలో జరిగే కార్మిక మహాగర్జనకు మద్దతుగా ఈ నెల 23 న చోడవరం తహసీల్దార్ కార్యలయం వద్ద, 24 నర్సీపట్నం ఆర్. డి.వో కార్యాలయం వద్ద దీక్షలు, అనంతరం 25న అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు, కార్మికులు, రైతులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నేయల హరి, ఏఐటీయూసీ నాయకులు బొబ్బిలి మణి, కొసర తాతారావు, గుమ్మాలు పరమేశ్వరరావు, కోన నూకరాజు, కె.అప్పారావు, ఎన్.అప్పారావు, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 1 పై జగన్‌రెడ్డికి ఉలికిపాటు : బుద్ధ నాగజగదీష్

విశాలాంధ్ర : అనకాపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కు ప్రజల్లో వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక అలాగే ప్రభుత్వంపై వస్తున్న ప్రజా వ్యతిరేకతను గుర్తించి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టబోయే యువ గళం పాదయాత్రను ఎలాగైనా అడ్డుకోవాలని జగన్ రెడ్డి బ్రిటిష్ కాలం నాటి జీవోను దుమ్ము ధూళి దులిపి విడుదల చేసిన జీవోను రోడ్లపై బహిరంగ సమావేశాలకు షరతులు విధిస్తూ తెచ్చిన జీవో నెంబర్ 1 అమలను హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు సస్పెండ్ చేసిన దానిపై సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం సవాలు చేయడం జగన్ రెడ్డి ఉలుకు పాటుని తెలుపుతుందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు విలేకరుల సమావేశంలో వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఈ జనవరి 27వ తేదీ నుండి కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు 400 రోజులు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర కు ఆటంకం కలిగించి ఆపివేయాలని దురుద్దేశంతో జీవో నెంబర్ 1 అడ్డం పెట్టుకొని నిలువరించాలని జగన్ రెడ్డి ప్రయత్నాలు సాగవని నాగ జగదీష్ జగన్ రెడ్డి పై మండిపడ్డారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు గణాల విష్ణు చౌదరి పట్టణ శాఖ ఉపాధ్యక్షులు బోడి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే పార్టీకి పూర్వ వైభవం



విశాలాంధ్ర - చింతపల్లి : సమిష్టి కృషితోనే పార్టీకి పూర్వ వైభవం తీసుకు రావడం సాధ్యమని తెదేపా మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు అన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తెదేపాలో వివిధ కారణాల వలన మరణించిన, అనారోగ్యంతో బాధపడుతున్న ఆ పార్టీ సీనియర్ నాయకుల కుటుంబాలను ప్రస్తుతం తెదేపాలో చురుకుగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పార్టీ యువ నాయకత్వం కలసి వారి యోగక్షేమాలు తెలుసు కొనేందుకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా అనారోగ్యంతో ఇంటికే పరిమితమైన బేరా రామలింగం పడాల్ ను శనివారం ఎర్ర బొమ్మల గ్రామంలో ఆయన స్వగృహంలో పరామర్శించారు. మాజీ మండల అధ్యక్షులు బేరా సత్యనారాయణ ను మర్యాద పూర్వకంగా కలిసిన తెదేపా మండల నాయకత్వం మండల అధ్యక్షులు కిలో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తాయని ఆశిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు కిముడు లక్ష్మయ్య, అండా?బు లక్ష్మణ్, చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు రీమల ఆనంద్, చినకాశింవలి, చౌడుపలి మాజీ సభ్యులు అరడ వీరబాబు, కవడం చితుకుల దొర, నాయకులు సోలబం నాగంనాయుడు, తెలుగు యువత గణపతి, కిముడు అప్పారావు, నంబారి సత్యవతి, ముర్ల బాస్కరావు, దూరి రామకృష్ణ, మహేష్, పి సుదర్శన్, సతిబాబు, గణేష్, అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సీడ్స్ భాదితులకు లక్ష రూపాయలు పరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర - అచ్యుతాపురం : బ్రాండిక్స్‌లో గల సీడ్స్ పరిశ్రమలో గ్యాస్ లీకైన దుర్ఘటనలో ఆసుపత్రి పాలైన 539 కార్మికులకు ఒక్కొక్కరికీ లక్ష రూపాయలు చొప్పున పరిహారం వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రొంగలి రాము డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా శనివారం కరపత్రం విడుదల చేసి కార్మికులకు పంపిణీ చేసారు. 2022వ సంవత్సరం జూన్ 3, ఆగష్టు 2వ తేదీలలో రెండు సార్లు విషవాయువులు లీకైన ఘటనపై మద్రాసులో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సుమోటో కేసు నమోదు చేసింది. భాదితులకు నష్టపరిహారంతో పాటు పర్యావరణ పునరుద్ధరణకు పది కోట్ల రూపాయల జరిమానా కట్టాలని త్రిసభ్య ధర్మాసనం సీడ్స్ యాజమాన్యాన్ని ఆదేశించిందన్నారు. ప్రమాదంపై నివేదిక బయటపెట్టాలని, ప్రమాదం జరగడానికి గల కారణాలను బహిర్గతం చేసి భద్రతా ప్రమాణాలు పాటించని పరిశ్రమల యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని సిఐటియు మండల కార్యదర్శి కూండ్రపు సోమునాయుడు డిమాండ్ చేసారు.

మత్స్యకార కార్పోరేషన్ డైరెక్టర్ చోడిపిల్లి శ్రీనివాసరావుకు అభినందనలు

విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్ : మత్స్యకార కార్పోరేషన్ డైరక్టర్‌గా తిరిగి మరోసారి నియమితులైన మండలం లోని వెంకటనగరం గ్రామానికి చెందిన చోడిపిల్లి శ్రీనివాసరావును ఎమ్మెల్యే గొల్ల బాబూరావుతోపాటు పలువురు నాయకులు, మత్స్యకారులు పూల దండలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, జడ్పీటీసీ లంకా సూర్య నారాయణ, పార్టీ మండల అధ్య క్షుడు ధనిశెట్టి బాబూరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, గారా ప్రసాద్, జగతా శ్రీను, ఎంపీ టీసీలు కలిదిండి సతీష్‌రాజు, పల్లెల మణికంఠ స్వామి, కొంతం నరేష్, యజ్జల సత్యనారాయణ, మేడిశెట్టి రాము, కేశనకుర్తి సత్తి బాబు, పక్కుర్తి లోవకుమార్, వేమ గిరి లక్ష్మణరావు పాల్గొన్నారు.

క్యాంటీన్ నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - యలమంచిలి : పట్టణంలో గల శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతనంగా నిర్మితమైన క్యాంటీన్ నిర్వహణకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వాని స్తున్నామని, విద్యాశాఖ కళాశాల కమీషనర్ తెలిపారు.

టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేయాలి

విశాలాంధ్ర - మల్కాపురం : పశ్చిమ నియోజకవర్గం పరిధి కొత్త నక్కవానిపాలెం చెక్ పోస్ట్ ఏ వాయుపుత్ర కాలనీ ఏరియాలో 59 వార్డు లలో జగనన్న కాలనీ టిట్కో ఇల్లులు ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే ఇవ్వాలని మరియు స్థలము ఉండి స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి జగనన్న స్కీముకు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షలు ఉచితముగా ఇవ్వాలని ఇసుక సిమెంట్ ఉచితంగా ఇవ్వాలని శనివారం సిపిఐ పార్టీ నాయకులు డిమాండ్ చేస్తూ అర్హులు అయిన వారి చేత సంతకాలు చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంతకాలు సేకరణ జనవరి నెల ఆఖరి వరకు రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో చేయాలని రాష్ట్ర సమితి పిలుపు మేరకు పశ్చిమ నియోజక వర్గం కార్యదర్శి ఆంజనేయ మరియు సహాయ కార్యదర్శి గుడాల రాంబాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గండ అప్పారావు, డొక్కాడ గోపాల్ రావు, శ్రీలక్ష్మి రమణమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

సింగవరం గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

విశాలాంధ్ర - చీడికాడ : మండలంలోని సింగవరం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు శనివారం గ్రామంలోని గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికివెళ్లి వెళ్లి ప్రభుత్వ పథకాలు అమలు సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు ప్రజా సమస్యల తీర్చేందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమం ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరచా జయమ్మ, లాలం జానకిరామ్, సర్పంచ్ సారగడం సన్యాసి నాయుడు, వైకాపా మండల కన్వీనర్ గొల్లవిల్లి రాజబాబు, స్వామి నాయుడు, యర్ర అప్పారావు, సరగడం జయరామకృష్ణ, అర్జున తదితరులు పాల్గొన్నారు.

గంట్యాడలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'

విశాలాంధ్ర - పెదగంట్యాద : తెలుగుదేశం పార్టీ ప్రస్తుత ప్రభుత్వ పనితీరును ఎండగడుతూ రాష్ట్రం అంతా చేపట్టిన లిఇదేమీ కర్మ మన రాష్ట్రానికిలి నిరసన కార్యక్రమం ఈ రోజు పెద గంట్యాడ ప్రాంతములో లివిశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి రెడ్డి ఆధ్వర్యములో నిర్వహించడం జరిగింది. ప్రస్తుత ప్రభుత్వ పనితీరు వలన రాష్ట్ర భవిష్యత్తు ఎలా నాశనం అవుతుంది విజనరీ, మాజీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం అవసరాన్ని వివరిస్తూ ప్రజల నుండి కూడా అభిప్రాయాలు సేకరిస్తూ జరిగింది. ఈ కార్యక్రమంలో 75వ వార్డు టీడీపి అధ్యక్ష కార్యదర్శులు నమ్మి అప్పారావు, దోమ్మేటి పెరుమాళ్ తెలుగుదేశం సీనియర్ నాయకులు శ్రీమూసిరి శ్రీనివాస రావు,నామాల పెంటయ్య నంబారు పైడయ్య పెద్దాడ సోము నాయుడు, ముద్దుర్తి సాంబ, బస అప్పల రెడ్డి, సోము నాయుడు , రాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలం నేలతేరు గ్రామంలో కస్తూరిబాగాంధి బాలికా విద్యాలయంలో ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆకస్మిత తనిఖీ చేయడం జరిగింది. విద్యార్థులతో మాట్లాడుతూ , పరీక్షా విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పాఠశాల ప్రారంభోత్సవం నాడు విద్యార్థులందరూ 100 శాతం హాజరు ఉండాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల పరిసరాలను చూసి, రోజువారి కార్యక్రమాను అడిగి తెలుసుకున్నారు ఈ తనిఖీలో డీఈవో చంద్రకళ, ఏపీసి శ్రీనివాసరావు, డియం.గౌరీ శంకర్, ఎంఈఓ పద్మావతి, స్కూల్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

సామాన్యుల నెత్తిన గుదిబండలా జగన్ సర్కార్..!

విశాలాంధ్ర - భీమిలి : వైకాపా ప్రభుత్వం అస్తవ్యస్త విధానాలతో సామాన్యుల నెత్తిన గుదిబండలా తయారయిందని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజక వర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఇదేమి కర్మ కార్యక్రమం భీమిలి జోన్ 3వ వార్డు నేరళ్లవలస కోలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాట్లాడుతూ ప్రజల నెత్తిన భస్మాసుర హస్తాలు పెట్టినట్లు పాదయాత్రలో అందరి తలలపై చేతులు వేసి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నారని ఎద్దేవా చేసారు. నేడు సామాన్యుల దగ్గర నుండి మేధావులు, విద్యావంతులు వరకు అందరూ వైకాపా ప్రభుత్వం అవలంబిస్తున్న చెత్త విధానాలపై చర్చించుకుంటున్నారని అన్నారు. ఇలాంటి పాలన దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఉండదని అన్నారు. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాలను కోర్టులు ప్రశ్నిస్తున్నా మొండి వైఖరి అవలంబిస్తుందని అన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని సాగానంపాలని, ప్రజలందరూ ఏకతాటి మీదకు వచ్చి ప్రజా ప్రభుత్వాన్ని, అభివృద్ధి చేసిన ప్రభుత్వాన్ని, యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రభుత్వాన్ని, మహిళలకు అండగా ఉండే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని గంటా నూకరాజు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అల్లిపిల్లి సతీష్, వియ్యపు నాయుడు, రేగాని శంకర్ రావు, ఎమ్. రిజ్వానా, కె. పైడిరాజు, బర్రి రాము, వి. పతి, జి. పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రను అడ్డుకునేందుకే జగన్ సర్కార్ కుట్ర

విశాలాంధ్ర బ్యూరో - విశాఖ పట్నం : రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న మండి పడ్డారు శనివారం విశాఖ టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర అడ్డుకోవడానికి జీవో నెంబర్ వన్ తీసుకొచ్చారన్నారు. చంద్రబాబుకి, లోకేష్‌కి ప్రాణ హాని ఉందన్నారు. పాదయాత్రకు సంబం ధించి డీజీపీకి ఎప్పుడో అప్లై చేశామని, ఇప్పటికీ అనుమతి ఇవ్వలేదని బుద్దా వెంకన్న తెలిపారు. అనుమతి ఇచ్చినా ఇవ్వకపోయినా జనవరి 27న కుప్పం నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. దానిని ఆపితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారన్నారు. కేంద్ర ప్రభుత్వం లోకేష్ పాదయాత్రకు ప్రత్యేక బలగాలు ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జీఓ నంబర్ 1ని ఉపసంహరించుకోవాలన్నారు. లోకేష్ పాదయాత్రకు డీజీపీ అనుమతులు ఇవ్వాలని బుద్దా వెంకన్న కోరారు. టీడీపీలో ఎవరూ ఎవరిని కించపరిచే విధంగా మాట్లాడలేదన్నారు. గంటా శ్రీనివాస రావును అయ్యన్న ఎక్కడా అగౌరపరిచే విధంగా మాట్లాడలేదని బుద్దా వెంకన్న పేర్కొన్నారు. అనుమతులు ఇచ్చినా ఇవ్వకపోయినా కుప్పం లో ఈనెల 27తేదీ ఉదయం 11 గం లకు లోకేష్ పాదయాత్ర మొదలవుతుందన్నారు. మా టార్గెట్ లోకేష్ అని జగన్ అన్నారని,లోకేష్ మీద దాడులు చేస్తారనే అనుమానాలు వున్నాయన్నారు. కేంద్రం జోక్యం చేసుకుని కేంద్ర బలగాలతో రక్షణ కల్పించాలని కోరారు. పాదయాత్రకు ప్రజలు ఉత్సాహం చూపుతోంటే జీఓ నెంబర్ 1 తో అడ్డుకోవాలని చూస్తున్నారన్నారు. పాదయాత్రకు ముందే దరఖాస్తు చేశామని, జీవో నెంబర్ 1ని రద్దుచేసి లోకేష్ పాదయాత్రకు డీజీపీ అనుమతులు మంజూరు చేయాలని కోరారు. పాదయాత్రలకు గతంలో ఏపార్టీకి అనుమతులు ఆపిన దాఖలాలు లేవున్నారు. జీఓ నెంబర్ 1 పై హైకోర్టు అక్షింతలు వేసినా సుప్రీంకోర్టుకు వెళ్లారని, పాదయాత్ర విజయవంతం అవుతుందనే భయంతో జగన్ వున్నారుఅని అన్నారు.

మృతుని కుబుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - చీడికాడ : మండలంలోని తురువోలు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కోటకాల రామకృష్ణ కుటుంబాన్ని టీడీపీ పార్టీ నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు పరామర్శి 30 వేల ఆర్థిక సాయం చేశారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్థానిక నేతలు 25 వేల రూపాయల సమకూర్చగా తమ వంతు 5000 రూపాయలు కలిపి మొత్తం 30 వేల రూపాయలు మృతిని తల్లి గారికి అందజేశామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ బిలా కోటేశ్వరరావు రెడ్డి సన్యాసినాయుడు పోతల నాయుడు బొడ్డు కోటేశ్వరరావు వెలగాల పైడినాయుడు తదితరులు పాల్గొన్నారు

ఏపీజీవీబీ బ్యాంక్ సేవలు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - ఎస్.రాయవరం : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ (ఏ.పి.జి.వి.బి) బ్యాంక్ సేవలను ఖాతాదారులు, రైతులు వినియోగించుకోవాలని బ్రాంచి మేనేజర్ కె.సూర్య భాస్కర్ రావు తెలిపారు. శనివారం మండల కేంద్రం యస్.రాయవరం గ్రామంలో బ్యాంకు వినియోగదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు అందిస్తున్న సేవల వివరాల గురించి వివరించారు. ఒక గ్రాము బంగారానికి 3950 రూపాయల రుణం ఇవ్వడమే కాకుండా అతి తక్కువ వడ్డీకే ఈ రుణం ఇవ్వడం జరుగుతుందన్నారు. అతి తక్కువ పెట్టుబడితో అటల్ పెన్షన్ యోజన అందుబాటులో ఉందన్నారు. డిపాజిట్ల పై అత్యధిక వడ్డీలు ఇస్తున్న ప్రభుత్వ రంగ బ్యాంక్ ఏ .పి.జి.వి.బి నే అన్నారు. ఫిక్సడ్ డిపాజిట్ స్కీం లో సీనియర్ సిటిజన్ లకు అత్యధిక వడ్డీ 8.0 శాతం ఇస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నిత్య జీవితంలో భాగం కావాలి : డీఎస్పీ

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్ : రోడ్డు భద్రత అనేది నిత్య జీవితంలో ఒక భాగం కావాలని డీఎస్పీ పి.శ్రీనివాసరావు అన్నారు.జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా శనివారం నాడు స్థానిక గుఱ్ఱప్ప కళ్యాణ మండపంలో ఆటో,ద్విచక్ర ,నాన్ ట్రాన్స్పోర్ట్ వాహనాల డ్రైవర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలను పాటించడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చన్నారు. రోడ్డు భద్రత అనేది ప్రతి క్షణం, ప్రతి నిమిషం, ప్రతి రోజూ అవసరమని, దానిని నిర్లక్ష్యం చేయరాదన్నారు. ప్రమాదాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పిస్తూ చైతన్యపర్చేందుకే రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.అనంతరం మహిళా పోలీసుల వాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై కె.పావినాయుడు, ట్రాఫిక్ ఎస్సై ఈశ్వర్రావు, వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయిపడిని వ్యక్తికి రూ.5 వేల సాయం

విశాలాంధ్ర - దేవరాపల్లి : దేవరాపల్లి మండలంలో మారేపల్లీ గ్రామానికి చెందిన ముత్యాల నాయుడుకు ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగి విశాఖపట్నంలో సుశ్రుత ఈ.ఎన్.టి. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ముత్యాల నాయుడును మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు పైలా ప్రసాదరావు పరామర్శించి అతని ఆరోగ్యం పై యోగా క్షేమాలు అడిగి తెలుసుకుని, రూ.5 వేలు ఆర్థిక సాయంగా అందజేశారు.

మహిళలలో రక్తహీనత లోపం లేకుండా చూడాలి

విశాలాంధ్ర - మునగపాక : మహిళలలో రక్తహీనత లోపం లేకుండా చూడాలని మూలపేట గ్రామ సర్పంచ్ బీశెట్టి గంగప్ప నాయుడు కోరారు. మండలంలో మూలపేట గ్రామంలో స్వాభిమాన్ పైలెట్ ప్రాజెక్టు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నపిల్లలు, 19 సంవత్సరాల వయసుగల బాలికలను గుర్తించి వారిలో రక్తహీనత ఉంటే వారికి సరైన వైద్య సౌకర్యాలు అందించాలని,బాల్యవివాహాల నివారణ చేపట్టడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. ఈ సదస్సులో సెక్రటరీ శ్రీలక్ష్మి,ఆశ వర్కర్లు, వాలంటీర్లు, మహిళలు పాల్గొన్నారు.

నేత్రానందంగా తెప్పతిరునాళ్ళు

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీనరసింహ స్వామివారి తెప్పోత్సవం (నౌకావిహారం) పుష్యబహుళ అమావాస్య శనివారం సాయంత్రం నేత్రానందంగా జరిగింది. వరహా లక్ష్మీ నరసింహ స్వామివారు వేణుగోపాల స్వామి అలంకరణలో ఉభయ దేవేరులు శ్రీదేవి, భూదేవి సమేతంగా అప్పన్న తెప్ప తిరునాళ్లలో భక్తులకు దర్శన మిచ్చారు. భక్తులు స్వామిని దర్శించుకుని భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. తెప్పోత్సవం సందర్భంగా సింహగిరిపై అప్పన్న ఉత్సవ మూర్తులు గోవిందరాజస్వామిని వేణుగోపాలుని అలంక రణలో స్వర్ణాభరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి మెట్ల మార్గం ద్వారా కొండదిగువకు తీసుకువచ్చారు. తొలిపావంచా వద్దకు చేరుకున్న స్వామివారిని ఆలయ అధికారులు గ్రామస్థులు, దేవస్థానం అధికారులు స్వాగతం పలికారు. భక్తజన సందోహం నడుమ అప్పన్నను ఊరేగింపుగా వరాహ పుష్కరిణి వద్దకు తీసుకువచ్చారు. వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాలంకరణతో సర్వాంగ సుందరంగా శోభాయ మానంగా తీర్చిదిద్దిన హంస వాహనంపై స్వామిని ఉభయ దేవేరులను అధిష్టింపజేశారు. హరినామస్మరణల నడుమ, మంగళవాయి ద్యాల నడుమ, వేద మంత్రాలు వల్లిస్తూ హంస వాహనాన్ని పుష్క రిణిలో మూడుపర్యాయాలు తెప్పోత్సవాన్ని నిర్వహించారు. పుష్కరిణి మధ్యలో ఉన్న మండపంలో అప్పన్న ఉత్సవ మూర్తులను ఆశీనులను సింహాద్రినాథుని తెప్పోత్సవం సందర్భంగా ఇంచార్జ్ కార్యనిర్వాహణాధికారి వి.త్రినాధరావు, ఈఈలు శ్రీనివాసరాజు, రాంబాబు, డిఈ నాగేస్వరరావు, పోలీస్, అగ్నిమాపక, ఇరిగేషన్ బృందాల అధికారులు, సిబ్బంది వివిధ విభాగాల ఏఈఓలు ఆధ్వర్యంలో వరాహపుష్కరిణి వద్ద సిబ్బంది పకడ్బందీగా ఏర్పాట్ల చేశారు.

ఫ్యామిలీ ఫిజిషియన్ క్యాంపు పరిశీలన

విశాలాంధ్ర - హుకుంపేట : మండలంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గూడ గ్రామంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ ఫిజిషియన్ క్యాంపును అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా పరిశీలించారు. 104 వాహనం ద్వార గూడ గ్రామంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ ఫిజిషియన్ వైద్య శిబిరంలో గర్భిణీలకు నిర్వహిస్తున్న చెకప్, ఇతర వ్యాధులకు సంబంధించిన ఇ.సి.జి పరీక్షలు, రక్తపోటు, హిమోగ్లోబిన్ శాత నిర్ధారణ పరీక్షలు, రోగులకు అందిస్తున్న మందులను పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ గ్రామస్తులు ఈ శిభిరంను సద్విని యోగపరుచు కోవాలని ఆయన కోరారు.అనంతరం గొచ్చరి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో జరుగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమంను చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారంను పరిశీలించరు సకాలంలో గర్భిణులను గుర్తించి నమోదు చేయుట ఐ.ఎఫ్.ఏ మాత్రలు అందించుట, అర్హులకు సకాలంలో వ్యాక్సినేషన్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పి.హెచ్.సి హుకుంపేట లో సందర్శించి బర్త్ వెయిటింగ్ హెరామ్ ద్వార గర్భిణులకు అందిస్తున్న వైద్య సేవలు, పౌష్టికాహారం ను గర్భిణులకు అడిగి తెలుసుకుని రికార్డులను తనిఖీ చేశారు. శనివారం విశాలాంధ్ర లో వెలువడిన వైద్యుల నిర్లక్ష్యంతో పసి బాలుడు మృతి వార్తకు స్పందించి గదుగుపల్లి గ్రామంలో జరిగిన శిశు మరణం నకు గల కారణాలను తల్లి కె ఝూన్సీ, కుటుంబ సభ్యులకు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రికి పాడేరు వైద్యాధికారి డా. నీరజ, జిల్లా టి.బి పర్యవేక్షకులు వి కిరణ్, పి.హెచ్.సి హుకుంపేట వైద్యాధికారి, డా. మెహర్ సుమన, ఆరోగ్య విస్తరణ అధికారి బి.లక్ష్మణ్, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు మరియు పి.హెచ్.సి సిబ్బంది పాల్గున్నారు.

జీవీఎంసీ 96వ వార్డుకు వైసీపీ కన్వీనర్ల నియామకం

విశాలాంధ్ర - పెందుర్తి : జీవీఎంసీ 96వ వార్డు పరిధిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్లను పెందుర్తి ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజ్ నియమించారు. శనివారం ఉదయం వార్డు పార్టీ కార్యాలయంలో 30 మంది పేర్లను ప్రకటించి వారికి కన్వీనర్లుగా బాధ్యతలు అప్పగించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇప్పుడు తాను ప్రకటించిన వారే కన్వీనర్లుగా కొనసాగుతారని, సంక్రాంతి ఫ్లెక్సీలో తమకు తాముగా ప్రకటించుకున్న పేర్లకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. తాను ప్రకటించిన కన్వీనర్లు రాతపూర్వకంగా సిఫారసు చేసిన వారిని మాత్రమే గృహసారథులుగా ఎంపిక చేస్తామని తెలిపారు. కన్వీనర్లు గృహసారదులు పార్టీకి ప్రభుత్వానికి వారదులుగా పనిచేసి సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువు చేయాలని సూచించారు. పార్టీ పరువును బజారుకీడ్చిన నాయకులపై అధిష్టానం త్వరలో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే వెల్లడించారు. మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, తనపై చేసిన ఆరోపణలను రుజువు చేయాలని లేకుంటే ఆయన చెప్పినట్లుగానే ఆత్మహత్యకు సిద్ధపడాలని సవాల్ విసిరారు. సమావేశంలో వార్డు పార్టీ అధ్యక్షుడు దాడి ఉమా మహేశ్వర్రావు, సీనియర్ నాయకులు దాడి రమణచిట్టి, గొర్లె రామునాయుడు, సరగడం నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా అమలు చేయాలి

విశాలాంధ్ర - విశాఖ : రాష్ట్ర విభజన జరిగి తొమ్మిది సంవత్సరాలు గడిచినప్పటికీ విభజన చట్టంలో పేర్కొన్న నిధులు, ప్యాకేజీలు, ఉన్నత విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రాజెక్టులు అమలు చేయలేదని విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నగరంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మహంకాళి సుబ్బారావు. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు వై.రాము. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వై.రాంబాబు, తెలుగు యువత విశాఖ జిల్లా కార్యదర్శి పెంటిరాజు, కార్మిక సంఘాల నాయ కులు కనకారావు, ఈశ్వరరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి సత్యవతి

మాట్లాడుతూ, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీతో పాటు విభజన హామీలు అమలు చేయాలని, ప్రత్యేక హెూదా ఉంటే కేంద్రం 90 శాతం నిధులను గ్రాంట్ గా ఇస్తుందని, దాని వల్ల అభివృద్ధి వేగంగా జరుగుతుందని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అలోచన రాష్ట్రానికీ తీవ్ర అన్యాయం చేయడమేనని విమ ర్శించారు. విద్యార్థులు, యువజన సంఘాలు.. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, విభజన హామీల సాధనకై యువజన, విద్యార్థి సంఘాల బస్సు యాత్ర హిందూ పురం నుండి ఇచ్ఛాపురం వరకు నిర్వహించడం కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని అనుమతి కోరితే నిరాకరించడాన్ని విమ ర్శించారు. ప్రభుత్వం అనుమతులు ఇవ్వక పోయినా ప్రజలు, విద్యార్థులు, యువకుల మద్దతుతో బస్సు యాత్రను విజయవంతం చేస్తామని చెప్పారు. విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో డివైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి విజయ, రాజు, నితిన్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

స్వయంకృషి, ప్రణాళికతో కృషి చేస్తే ప్రతి కార్యక్రమం విజయవంతమే

విశాలాంధ్ర - చింతపల్లి : స్వయంకృషి, పట్టుదల ప్రణాళికలతో కృషి చేస్తే ఏ రంగంలోనైనా అభివృద్ధి సాధ్యమని మార్కె టింగ్ అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి అన్నారు. శనివారం మండలంలోని పెంటపాడు సమీపంలో నాబార్డ్ సహాయ, సహ కారంతో మా తోట, గిరిజన వికాస్ సంస్థలు సంయుక్తంగా చేపడుతున్న కాఫీ పల్పింగ్ ను మా తోట చైర్మన్ పూజారి ఈశ్వరమ్మ, మా తోట సీఈవో వనపల చిన్నారావు, గిరిజన వికాస్ స్వచ్ఛంద సేవ సంస్థ సీఈవో నెల్లూరి సత్యనారాయణ లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1993 నుంచి చింతపల్లి ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని, ఇప్పుడిప్పుడే చిన్న చిన్న పరిశ్రమలు చింతపల్లి ప్రాంతానికి తరలి వస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలని సూచించారు. రాబోవు కాలంలో చింతపల్లి ప్రాంతంలో చిన్న చిన్న పరిశ్రమలే పెద్ద పెద్ద కంపెనీలు గా అవతరించాలని ఆయన ఆకాం క్షించారు. కాఫీ, పసుపు, మిరియాల వంటి సేంద్రీయ పంటలు నాణ్యతగా ఉంటే దేశ, విదేశాలలో మంచి డిమాండ్ పలుకుతాయన్నారు. పసుపు, కాఫీ, మిరియాలు, రాజ్మా వంటి వాణిజ్య పంటలతో పాటు తేనె తదితర వాటిని నాణ్యత పరంగా ఉంటే ప్రతి వస్తువుకు ధ్రువపత్రాలు సమకూర్చి లబ్ధి పొందే అవకాశాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి ఇంగువ రామారావు, అసోసియేషన్ టెక్నో సర్వ్ జి రితీష్, టెక్నో ఫీల్డ్ ఎక్స్టెన్సన్ అధికారి తాడి నూకరాజు, లోవరాజు, రాంబాబు, జయరాం పాల్గొన్నారు.

పింఛన్ అందలేదని వృద్ధురాలు ఆవేదన

విశాలాంధ్ర - మారేడుమిల్లి : జనవరి 21బీ అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలంలోని వేటుకూరి పంచాయతీ దేవులంక గ్రామానికి చెందిన కథల పొట్టమ్మ(90) అను వృద్ధురాలు పింఛన్ రాకపోవడంతో వేటుకూరు పంచాయతీలో నాలుగో విడత నమస్తే ప్రజా ప్రతినిధి కార్యక్రమంలో ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా సర్పంచ్ ఈ .మల్లీశ్వరి మాట్లాడుతూ వృద్ధురాలి పింఛన్ ఆపేయడం అన్యాయమని, పొట్టమ్మ పేరు మీద ఏడు ఎకరాల భూమి ఉందంటూ ప్రభుత్వ లెక్కలు చూపిస్తున్నారని. వృద్ధురాలికి రేషన్ బియ్యం లేకుండా బ్రతకడానికి ఎటువంటి భరోసా లేకుండా ప్రభుత్వం చేయడం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారు. వృద్ధురాలికి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని సందర్భంగా డిమాండ్ చేస్తున్నామని వివరించారు.

సంక్షేమ రధసారధి సీఎం జగన్ : ఎమ్మెల్యే భాగ్యలక్ష్మీ

విశాలాంధ్ర - జీకే వీధి : ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ రధసారధి అని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ అన్నారు. రెండో రోజు జీకేవీధి మండలం పెదవలస పంచాయతీ పిల్లిగొంది, బడిశాల, పెదవలస గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గడపగడపకు పర్యటిస్తూ సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు అందించడమే ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. గ్రామ సచివాలయం వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో సంక్షేమ పాలనను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజల మన్ననలను పొందుతుంటే దాన్ని జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు తీవ్రమైన విమర్శలు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శివరత్నం, ఎంపిపి బోయిన కుమారి, వైసిపి మండలాధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, వైస్ ఎంపీపీ సప్పాగెడ్డ ఆనంద, లోత దేముడు, జిల్లా వ్యవసాయశాఖ కమిటీ చైర్మన్ సరస్వతి, మండల యూత్ అధ్యక్షుడు అరుణ కుమార్, సొసైటీ చైర్మన్ వి.ప్రసాద్, సర్పంచ్ అడపా ప్రియాంక, విరోజీ నాగరాజు, వనపల కాసులమ్మ, దేశగిరి నాగులమ్మ, బొబ్బిలి లక్ష్మి, కొర్ర సుభద్ర, పాంగి కృష్ణరావు, కంకిపాటి వీరేంద్రప్రసాద్, కుందరి రామకృష్ణ, ఎంపిటిసి సత్యనారాయణ, నాగమణి, జోరంగి సరస్వతి, అడపా లోవలక్ష్మీ, కంకిపాటి గిరిబాబు, డైరెక్టర్ విరోజీ త్రిమూర్తులు, వనపల రాజేష్, మాజీ జడ్పీటీసీ మత్సరాజు, ఎంపిడిఓ ఉమామహేశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ భగవంతరావు, పంచాయతీరాజ్‌శాఖ ఎఇ జ్యోతిబాబు, ఏఓ మధుసుధనరావు, వివిధ శాఖల అధికారులు, వార్డు మెంబర్లు పి.మంగ, జి.దొర, సచివాలయ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉక్కు ప్రజాగర్జనను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - కూర్మన్న పాలెం : ఉక్కు ఉద్యమాన్ని రెండవ దశలోకి తీసుకువెళ్లడంలో భాగంగా జనవరి 30వ తారీకు జరుగుతున్న ఉక్కు ప్రజా గర్జనను జయప్రదం చేయండి అని స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటిదాస్ పిలుపునిచ్చారు. నేడు

ఉక్కునగరం సిఐటియు కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి వరకు కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాన్ని నిర్వహించిందని ఈ సమస్యపై ఐక్యతను రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని నిర్మించడానికే ఉక్కు ప్రజా గర్జనలు నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. కనుక ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క కార్మికుడు భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న 78 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో ఉన్న పార్టీలకు వివిధ ఎజెండాలు ఉన్నాయని ఆయన అన్నారు. రాష్ట్ర అభివృద్ధి స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలో కొనసాగడం ద్వారానే ఉందన్న సత్యాన్ని వివిధ పార్టీల ప్రతినిధులు ఒప్పుకుంటున్నారని ఆయన వివరించారు. అందులో భాగంగానే ఈనెల 23 వ తారీఖున గాజువాక లో ఉన్న 21 మంది కార్పొరేటర్లతో వెస్ట్ రామచంద్ర హెూటల్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. దీనిలో స్థానిక శాసనసభ్యులు మరియు స్థానిక కార్పొరేటర్లు పాల్గొంటున్నారని దీన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్టీల్ సిఐటియు ప్రతినిధులు బి అప్పారావు, పి శ్రీనివాసరాజు, గంగాధర్, యు వెంకటేశ్వర్లు, మరిడయ్య, నీలకంఠం, కృష్ణమూర్తి, పుల్లారావు, శశి రెడ్డి, ఉమామహేశ్వరరావు, ఆర్ రాజేశ్వరరావు, బిఎస్ మధుసూదన్, మొహిద్దిన్, సూర్యనారాయణ, కె బాలశౌరి, కె సత్యనారాయణ తదితరులతో పాటు వివిధ విభాగాల కార్యదర్శులు పాల్గొన్నారు.

రావిపూడి మృతి సాహిత్య లోకానికి తీరని లోటు

ఆచార్య కెయస్.చలం



విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : రావిపూడి వెంకటాద్రి మరణం సాహిత్య లోకానికి తీరని లోటని యుపిఎస్సి పూర్వ సభ్యులు ఆచార్య కె యస్.చలం అన్నారు.ఆయన హేతువాద, మానవ వాద ఉద్యమాలకే కాదు త్రిపురనేని సాహిత్య ప్రచారానికి, పెద్ద లోటు అన్నారు.101 యేళ్లు హాయిగా దేవుడు లేదని మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ఏం ఎన్ రాయ్ వాదాన్ని బలంగా వినిపించే ఆ నాటి గొంతు మూగ బోయింది. గత అర్ధ శతాబ్దం వారితో నాకున్న అనుబంధం చివరిగా హైదరాబాద్ లో హేతువాద సంఘం సభలు, 2013 లో కలిశాము. అపుడప్పుడు వారితో మాట్లాడే వాన్ని. ఆయన మరణం యిప్పుడు నిజంగానే గొప్ప శూన్యం మిగిల్చింది .వారి రచనలు ఉద్య మ స్ఫూర్తి కొన సాగించ వలసిన కరవ్యం ప్రగతి శీలురు అందరి పై వుందని అభిప్రాయ పడ్డారు.

మెడికల్ కళాశాల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మాకవరపాలెం : మాకవరపాలెం మండలం భీమబోయిన పాలెం గ్రామంలో 500 కోట్ల రుపాయలతో నిర్మాణం చేవడుతున్న వైద్య కళాశాల పనులను శనివారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్‌గణేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన నాటి నుంచి కళాశాల నిర్మాణ పనులు సాగుతున్నాయన్నారు. ఏడాది కాలంలో ఈ కళాశాల నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రుత్తల సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షుడు వాసు, నాయకులు పెట్ల భద్రాచలం, చిటికెల రమణ, బద్దు గోవిందా పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు సంక్షేమం కోసం ఖర్చు చేయాలి

విశాలాంధ్ర - సీలేరు : ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు సక్రమంగా ఆయా వర్గాల సంక్షేమం కోసం మాత్రమే ఖర్చు చేయాలని, వాటిని ఇతర సంక్షేమ పథకాలకు మళ్లించడం చేయవద్దని భారతీయ ఆదివాసుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గడుతూరి రామగోపాల్ హితవు పలికారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2013 జనవరి 24వ సంవత్సరంలో అసెంబ్లీలో ప్రవేశపెట్టి రాజపత్రం విడుదల చేయడం ద్వారా చట్టబద్ధత కల్పించిందన్నారు. దీని కాలపరిమితి 10 సంవత్సరాల 10 నెలతో ముగియనుందని, దీనికి మరొక పది సంవత్సరాలు పొడిగించేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత ప్రభుత్వాల ప్రాధాన్యతలలో వచ్చిన మార్పుల వలన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోయిందన్నారు.

గానాల రామ్మూర్తి సేవలు నేటి తరానికి స్ఫూర్తి

విశాలాంధ్ర - పెందుర్తి : గానాల రామ్మూర్తి నేటి తరానికి స్ఫూర్తిప్రదాత అని, విశ్వ బ్రాహ్మణులకు ఆదర్శ ప్రాయుడని వైసీపీ సీనియర్ నాయకులు కెల్లా సత్యనారాయణ కొనియాడారు. ఎంవిపి కాలనీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం కమ్యూనిటీ హాల్లో శనివారం ఉదయం గానాల రామ్మూర్తి జయంతోత్సవాలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఎప్పుడో మదరాసు రాష్ట్రంలో గానాల రామ్మూర్తికి ఎమ్మెల్సీ ఇవ్వడాన్ని గర్వపడుతున్నానన్నారు. జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శివకోటి శ్రీనివాసులు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులను బీసీలో చేర్చిన ఘనత గానాల రామ్మూర్తికే చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ నాయకులు కర్రి వేణుమాధవ్ విశ్వబ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు ఈశ్వరరావు, అడవికొలను వేణుగోపాలకృష్ణ, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి గిడిజాల పార్వతీశం ఆచారి మహిళాధ్యక్ష కార్యదర్శులు సీతామహాలక్ష్మి, తిరుమలరాణి, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

జగనన్న గృహ నిర్మాణాల పూర్తి చేయండి

విశాలాంధ్ర - కోటవురట్ల : జగనన్న గృహ నిర్మాణాల పూర్తి చేయండి. రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టా త్మకంగా చేపడుతున్న జగన్ గృహ నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్, తహసిల్దార్ జానకమ్మ లబ్ధి దారులకు సూచించారు. శనివారం మండల స్థాయి అధికారులతో కలిసి కైలాసపట్నం టీ జగ్గంపేట గ్రామాల్లో అమలవుతున్న జగనన్న కాలనీల నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడారు. జగనన్న గృహ నిర్మాణాలకు లబ్ధిదారులు ఆసక్తి చూపకపోవడంపై అధికారులు ఆరా తీశారు. గృహ నిర్మాణాలను చేపట్టినీ వారి పట్టాలను రద్దుచేసి మరొకరికి కాటాయించడం జరుగుతుందని హెచ్చరించారు. తక్షణమే గృహ నిర్మాణాలు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో పిఆర్డి ప్రేమ సాగర్, హౌసింగ్ ఏఈ జగదీశ్వరరావు, పంచాయతీరాజ్ జేఈ వర్మ, ఆర్డబ్ల్యూఎస్ జేఈ కరుణ, టీ జగ్గంపేట సర్పంచ్ గొల్లి రమణ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

బాల్య వివాహం చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర - పెదబయలు : మండలంలో జిల్లా సమగ్ర శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.సూర్యలక్ష్మి శనివారం ఆకస్మికంగా పర్య టించారు. తమరాడ, పెడబయలు. అంగన్వాడి కేంద్రాలను సందర్శించి రికార్డులను బాలబాలికలకు పెట్టే మెనూను పరిశీలించారు. బాలలకు ఆరోగ్యవంతమైన పోషకాహారం అందించాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం సీతగుంట జిటిడబ్ల్యూ బాలికల ఉన్నత పాటశాల, బాలికల వసతి గృహంలో 9, 10, తరగతులు చదువు తున్న విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు నిలువరించలని, వయస్సు నిండకుండా వివాహం చేసుకోకూడని అన్నారు. విద్యార్థులు చదువు పై శ్రద్ధ వహించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. చదువుతో పాటు ఆటపాటల యందు చురుకుగా పాల్గొనాలని అన్నారు. తప్పుడు మార్గం వైపు వెళ్లి జీవితాలను దుర్భరం చేసుకోవద్దని, 21ఏళ్లు నిండే వరకు వివాహాలు చేసుకోరాదని, జీవితం పై అవగాహన కలిగి ఉండాలనీ చిన్నప్పుడే వివాహం చేసుకుంటే పుట్టబోయే పిల్లలు బరువు తక్కువగా ఉండి పిల్లలు చనిపోయే ప్రమాదముందని అన్నారు.వి తల్లిదండ్రులు సహకారంతో ఎక్కడికైనా వెళ్లేందుకు సిద్ధపడలన్నారు. ప్రయివేటు వాహనాలలో ప్రయాణించేటప్పుడు డ్రైవర్లు మోసగించే అవకాశం ఉందనీ వాటి నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం దిశ చట్టం పగడ్బందిగా అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీడీపీఓ ఎన్.రాజ్యలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్రమణలో ఉన్న భూమిని అప్పగించాలి : ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

విశాలాంధ్ర - పాయకరావుపేట : వెంకటనగరం గ్రామంలో ఆక్రమణలో ఉన్న భూమిని స్వాధీనం చేసుకొని గ్రామానికి అప్పగించాలని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు తహశీల్దార్ జయప్రకాష్‌ను ఆదేశించారు. మండలంలోని వెంకటనగరం శివారు రాజానగరంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మత్స్యకార కార్పోరేషన్ డైరక్టర్ చోడిపిల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బాబూరావు మాట్లాడుతూ గ్రామానికి మంజూరైన రూ.44 లక్షలతో వాటర్ ట్యాంకు నిర్మాణం చేపట్టి తాగునీటి సరఫరా అందించాలని ఆదేశించారు. రూ.200కోట్లతో నియోజవకవర్గంలో ఇంటింటికి కుళాయి ఇచ్చే కార్యక్రమం చేపట్టామన్నారు. ఆపదలో ఉంటే ఆదుకునే ప్రభుత్వం జగన్ ప్రభుత్వమన్నారు. రాష్ట్రంలో జగన్ యుగం, జగన్ శకం కొనసాగుతుందని తెలిపారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ముఖ్యంగా రొయ్యల చెరువుల కారణంగా భూగర్భ జలాలు కలుషితమై ప్రజలు రోగాలు బారిన పడుతున్నారని చోడిపిల్లి శ్రీనివాసరావు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రొయ్యల చెరువులు మూసేయించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రోడ్డు నిర్మాణ పనులు, నాడు - నేడు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు, దేవవరపు సూర్యచక్రం, జడ్పీటీసీ లంకా సూర్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, గారా ప్రసాద్, జగతా శ్రీను, ఎంపీటీసీలు కలిదిండి సతీష్‌రాజు, పల్లెల మణికంఠస్వామి, కొంతం నరేష్, గంగిరెడ్ల వెంకటరమణ, త్రిపర్ణ సత్యనారాయణ, యజ్జల సత్యనారాయణ, మేడిశెట్టి రాము, పక్కుర్తి లోవకుమార్, కేశనకుర్తి సత్తిబాబు, వేమగిరి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఉగాది నాటికి జగనన్న కోలనీ నిర్మాణాలు పూర్తి చేయండి

విశాలాంధ్ర - పెందుర్తి : ఉగాది నాటికి జగనన్న కోలనీల నిర్మాణాలు పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు అధికారులను, సంబంధిత కాంట్రాక్టరులను ఆదేశించారు. శనివారం ఆయన ఎనిమిదవ జోన్ పెందుర్తి పరిధిలోని ముదబాక లో నిర్మిస్తున్న జగనన్న కోలనీని ప్రాజెక్ట్ డైరెక్టర్(యుసిడి) పాపు నాయుడుతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు ఇళ్ళ స్థలాలు మంజూరు చేసి వారికి ఇళ్ళు కట్టించి ఇవ్వడం జరుగుతుందని అందులో భాగంగా ముదబాక లో ఫేజ్-1 లో 270 ఎకరాలు, ఫేజ్-2 లో 50 ఎకరాలలో ఇళ్ళు, నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, మొత్తం 6028 ఇళ్ళు మంజూరు అవ్వగా లబ్ధి దారులు స్వచ్ఛందంగా వచ్చి 5080 ఇళ్ళను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, అలాగే 2653 మందికి ఎస్ హెచ్ జి ద్వారా లోన్లు పొందారని తెలిపారు. ప్రస్తుతం ఫేజ్-1, 2 లలో కలసి 330 ఇళ్లకు పునాదులు పూర్తి అయ్యాయని, మిగిలిన వాటికి పనులు మొదలు పెట్టి ఈ ఏడాది ఉగాది నాటికి ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులకు, సంబంధిత కాంట్రాక్టరు లకు ఆదేశించారు. ఇళ్ళ నిర్మాణంలో నాణ్యత పాటించాలని, కాంట్రాక్టరులకు అవసరమయ్యే విద్యుత్, మంచినీరు, నీటి సంపులు, వాచ్మెన్ గది లాంటి మౌళిక వసతులు కల్పించాలని హౌసింగ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇకపై ప్రతి వారం పనులు పరిశీలన తో పాటు చేస్తున్న పనుల రిజిస్టర్ ను తనిఖీ చేస్తామని తెలిపారు. ఈ పర్యటనలో డిసి(రెవెన్యూ) ఫణిరాం, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, హౌసింగ్ కార్యనిర్వాహక ఇంజినీర్ ఆర్‌పి రాజు, ఎఇ దీపక్, కార్యదర్శులు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు



విశాలాంధ్ర - గోపాలపట్నం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనరసింహ స్వామివారిని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగార్జున రెడ్డి, చైర్మన్ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ కమిషన్ శ్రీ ఠాకూర్ రాంసింగ్ కమిషన్ సభ్యుడు పి.రాజగోపాలరెడ్డికమిషన్ సభ్యుడు సూర్య ప్రతాప్ స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు వేదమంత్రాలతో నాదస్వరములతో ఘన స్వాగతం పలికారు. వీరు తొలుత కప్ప స్తంభం ఆలింగనం అనంతరము స్వామివారి దర్శనము తదుపరి వేద పండితులచే వేద ఆశీర్వచనము చేసి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను ఆలయ సహాయ కార్యని ర్వహణాధికారి నరసింహరాజు అందజేశారు. వీరితో డైరెక్టర్ ప్రాజెక్ట్స్ ఎల్.మహేంద్రనాథ్ వైజాగ్ పోలాకి శ్రీనివాస రావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ జోన్ 3 వైజాగ్ ఆర్ రామినాయుడు డిప్యూటీఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ గోపాలపట్నం డివిఎల్ కుమార్ పాల్గొన్నారు.

ధర్మాన్ని కాపాడేవారు కరువయ్యారు

విశాలాంధ్ర - అచ్యుతాపురం : దేవుడు పేరు చెప్పి భక్షించేవారు తప్ప ధర్మాన్ని కాపాడేవారు కరువయ్యారని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కొండకర్ల ఆవను ఆనుకుని ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహాన్ని తొలగించడంపట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆవ విస్తీర్ణం సుమారు 2 వేల ఎకరాలు ఒకప్పుడు ఉండేదని బోగాట. అయితే ప్రస్తుతం వందల ఎకరాలు కబ్జాకు గురైనప్పటికీ ఎప్పుడూ, ఎవ్వరూ, ఎటువంటి అభ్యంతరాలు తెలుపలేదు. కానీ కొన్ని అడుగుల స్థలంలో ప్రజలకు మనస్సాంతిని కలిగించే ఆలయాన్ని నిర్మిస్తే అది కొంత మంది బడా నాయకులకు ఆటంకం కలిగిందని ప్రజలు వాపోతున్నారు. సనాతన హిందూ సాంప్రదాయాలకు అడ్డుకట్ట వేసేందుకు శత విధాలా ప్రయత్నాలు చేస్తున్నారని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఒక వేళ అభివృద్ధికి ఆటంకం కలిగిందని అధికారులు భావిస్తే, హైందవుల మనోభావాలు దెబ్బ తీయకుండా ఆలయాన్ని మరోచోట నిర్మించి ఆపై అభివృద్ధి కొనసాగించాలే తప్ప ఆలయాలను తొలగించడం అన్యాయమన్నారు. ఆవను నమ్ముకుని జీవిస్తున్న ఎందరో మత్స్యకారులు వేటకు వెళ్లే సమయంల ోను, బోటు సికారు చేయడానికి వచ్చే సందర్శకులు సైతం ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రయాణం కొనసాగించేవారు. తమకు ఆనవాయితీగా మారిన ఆలయాన్ని తొలగించడం పట్ల మత్స్యకారులు సైతం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆవకు సమీపంలో ఆంజనేయ స్వామి విగ్రహాన్ని పున:నిర్మాణం చేయకుంటే బారీ ఆందోళన చేపడతామని ప్రజా సంఘాలు హెచ్చరించాయి.

అగ్ని బాధితుడికి పాత్రికేయుల సాయం

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు : మండల పరిధిలోని సుజనకోట పంచాయతీ కేంద్రంలో గురువారం మధ్యాహ్నం జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గృహంతో పాటు అన్ని రకాల సామాగ్రి కాలి బూడిదై అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన గిరిజన బాధితుడు మండి బావన్నకు ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సంఘం ఆధ్వర్యంలో శనివారం ముంచంగిపుట్టు మండల గిరిజన పాత్రికేయులు బాధితుడికి నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. శనివారం సుజనకోట గ్రామానికి వెళ్లి దగ్ధమైన గృహాన్ని పరిశీలించి, ఎటువంటి ఆదైర్య పడవద్దని, ఏపిటిఆర్‌ఏ ఎప్పుడు మీకు అండగా ఉంటుందని ధైర్యాన్నిచ్చారు. ఈ సందర్భంగా ఏపీటీఆర్‌ఏ జిల్లా సహాయ వర్గ సభ్యులు కాంతారు మోహన్ మండల అధ్యక్ష కార్యదర్శిలు కూడ మోహన్ రెయ్యల నాగభూషణంలు మాట్లా డుతూ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయి గృహం కాలిపోయి బాధితులు సర్వస్వం కోల్పోవడం బాధాకరమని, ఇటువంటి దుర్ఘటన చాలా దురదృష్టకరమన్నారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం అన్నట్లు మనిషి ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయంగా ఎపిటిఆర్‌ఎ అల్లూరి జిల్లా బాడీ ఆదేశాల మేరకు ఈ ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందనీ వారు అన్నారు. కార్యక్రమంలో మండల గిరిజన పాత్రికేయులు శంకర్ కిషోర్ కుమార్ కోటి బాబు భాస్కర్ ఈశ్వర్ అనీల్ కుమార్ ఆర్థిక సాయం అందించిన వారిలో ఉన్నారు,

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి : సీఐ రమణయ్య

విశాలాంధ్ర - నాతవరం : మండలంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని నర్సీపట్నం రూరల్ సిఐ పి.రమణయ్య పేర్కొన్నారు. శనివారం నాతవరం పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో సమస్యత్మక గ్రామాలపై నిరంతరం పర్యవేక్షిస్తుందని తెలిపారు. మండలంలో భూసమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. గ్రామాల్లో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన మా దృష్టికి తీసుకువస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామాల్లో జరిగే పండగలకు, తీర్థాలకు పోలీస్ శాఖ నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలన్నారు. అనంతరం పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నాతవరం ఎస్సై డి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనతో గాంధీనగర్ ప్రజల కళ్ళల్లో వెలుగులు

కనీస సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు అండగా 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత



విశాలాంధ్ర - కొమ్మాది : జీవీఎంసీ జోన్-2 పరిధి 5వ వార్డ్ శివశక్తినగర్ రోడ్ లోని గాంధీనగర్ ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్నా, ఈప్రాంత వాసులకు కనీసమౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇవి అన్ని గమనించిన 5వ వార్డు కార్పొరేటర్ మొల్లిహేమలత ప్రత్యేక శ్రద్ధతో గాంధీనగర్‌కు మౌలికసదుపాయాలు కల్పిస్తున్నారు. విద్యుత్ స్తంభాలు వీధిలైట్లు, డ్రైనేజీ వ్యవస్థ,రోడ్లు ఏర్పాటు అయ్యాయి. శనివారం రోడ్డుపనులను దగ్గర ఉండి పరిశీలించారు. త్వరలోనే ఇంటింటికి మంచినీటి సౌకర్యం కల్పిస్తానని, ఈరోజు 1 కోటి. 15 లక్షల వ్యయంతో 5వ వార్డు పరిధిలో శారదానగర్, వివేకానందనగర్, ముత్యాలమ్మకాలనీ లో నీటి పైపులైన్లకు శంకుస్థాపన జరిగిందని,త్వరలోనే సాయిరాంకాలనీ,డ్రైవర్స్ కాలనీ, వికలాంగులకాలనీ కొండవాలు ప్రాంతాలకు నీటి సౌకర్యం తో పాటు మౌలిక సదుపాయాలు అన్నీ కల్పిస్తామని స్థానిక ప్రజలకు కార్పొరేటర్ మొల్లిహేమలతకు హామీ ఇచ్చారు. ఈసందర్భంగా గాంధీనగర్ ప్రజలు కార్పొరేటర్ హేమలతకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీ స్థలాలను గిరిజనేతరులకు కట్టబెడితే సహించం.

విశాలాంధ్ర - పాడేరు : 1/ 70 చట్టానికి విరుద్ధంగా ఆర్టిసి అధికారులు వ్యవహారిస్తే ఉద్యమం తప్పదని చడిచప్పుడు లేకుండా టెండర్ సమావేశానికి గిరిజ నేతరులను పిలవడం గిరిజనులను మోసం చేయడమేనని గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పాడేరు ఆర్టీసీ డిపో పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలను నిబంధనలకు విరుద్ధంగా 1/70 చట్టం ని , ధిక్కరించి గిరిజనేతరులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి కూడ రాధా కృష్ణ హెచ్చరించారు. శనివారం పాడేరు ఆర్టీసీ డిపోలో పలువురు గిరిజన నేత రులతో టెండర్ సమావేశం నిర్వహించడం నిజమైన గిరిజ నులను మోసం చేయడమే అన్నారు. ముందస్తు ప్రకటనలు లేకుండా లేకుండా కేవలం గిరిజ నేతరులను మాత్రమే సమావేశానికి పిలవడం సరి కాదన్నారు. జిల్లాలో ఔత్సిక గిరిజన పారిశ్రామికవేత్తలు ఉన్నప్పటికీ కేవలం గిరిజ నేతలను సమావేశానికి పిలిచి నిరుద్యోగ గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దూరం చేస్తున్నారన్నారు. ఆర్టీసీ అధికారులు గిరిజనులపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే గిరిజనేతరులతో ఇటు వంటి రహస్య సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం కలగజేసుకొని, నిబంధనల ప్రకారం నిరు ద్యోగ గిరిజన యువ తకు ఆర్టీసీ ఖాళీ స్థలాలను లీజుకు అప్పగించాలని, డిమాండ్ చేశారు.

మోటార్ బైక్ ప్రమాదంలో ఒకరు మృతి

విశాలాంధ్ర - వి.మాదుగుల, : మోటార్ బైక్ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మాడుగుల గ్రామానికి చెందిన మంగేటి సత్తిబాబు (50), పాము భీమరాజు (40) లు శనివారం ఉదయం 11 గంటల సమయంలో ఎం.కోడూరు గ్రామం నుంచి మాడుగుల గ్రామానికి ఏపి 39 హెచ్ఈ 7055 మోటార్ బైక్‌పై వస్తున్న నేపథ్యంలో పిరమిడ్ సమీపానికి వచ్చే సరికి ప్రమాదానికి గురయ్యారు. జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో సత్తిబాబు అక్కడికక్కడే మృతి చెందారు. పైగా మృతుడు సత్తిబాబు కాలు విరిగి వేర్పాటుగా తుప్పల్లో చిక్కుకుంది. దీంతో మృతుడి కుటుంబ సభ్యులు జరిగిన ప్రమాదంపై పలు అనుమనాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే మరో వ్యక్తి భీమరాజుకు తీవ్ర గాయాలవ్వడంతో అటుగా వస్తున్న కొంత మంది 108కు సమాచారం అందించడంతో 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీంతో భీమరాజుకు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వైద్యులు అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి రిఫర్ చేసారు. విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎస్సై పి.దామోదరనాయుడు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి సంబంధించిన దానిపై ఆరా తీసారు. అనంతరం మృతుడు సత్తిబాబు మృత దేహాన్ని పోస్టమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై దామోదరనాయుడు తెలిపారు.

రక్త హీనతతో బాలింత మృతి

విశాలాంధ్ర - హుకుంపేట : రక్తహీనతతో బాలిత మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది దీనిని సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో గల గత్తుం పంచాయతీ గాలిపాడు గ్రామా నికి చెందిన జన్ని సన్యాసమ్మకు 28 గత పది నెల క్రింత బాబు జన్మించారు. అయితే ఆనార్యోంగా ఉందని గత మంగళవారం ఉప్ప ఆసుపత్రికి భర్త బాలరాజు తీసుకొచ్చాడు. సన్మాసమ్మకు వైద్యధికారులు పరీక్షలు నిర్వహించి రక్తం హీనత అధికంగా ఉందని వెంటనే విశాఖ కేజీహెచ్ కి తీసుకెళ్లాలని సూచించారు. అయితే భర్త కాస్తా డబ్బులు చూసుకొని తీసుకెళ్తానని స్వగ్రామమైన గాలిపాడు తీసుకొళ్లాడు. ఆరోగ్యం కాస్తా క్షీణించి శనివారం ఉదయం 11 గంటలకు మృతి చెందింది. ఈవిషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, విలపించారు.